# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 95 గుంటూరు, సోమవారం 15-12-2025 పేజిలు : 4 వెల. 2/-









## కన్హా శాంతి వనాన్ని దర్శించనున్న ఏపీ సీఎం చంద్రబాబు..

**డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం శంషాబాద్‌లోని కన్హా శాంతివనాన్ని సందర్శించ బోతు న్నారు. కన్హా శాంతి వనం అధ్యక్షుడు అయిన కమలేష్ డి.పటేల్ దాజీతో భేటీ కాబోతున్నారు. సోమవారం ఉదయం చంద్రబాబు జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ఉదయం 11 గంటలకు బయలు దేరి కన్హా శాంతివనం చేరుకోనున్నారు. రెండు గంటల పాటు శాంతివనంలోని వెల్ నెస్ , మెడిటేషన్ సెంటర్, యోగా కేంద్రాలను చంద్రబాబు తిలకించబో తున్నారు.అలాగే శాంతి వనంలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్ కేంద్రం, మెడిటేషన్ సెంటర్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియంతో పాటు హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను సీఎం సందర్శిస్తారు. అనంతరం శాంతివనం వ్యవస్థాపకుడు దాజీ నివాసానికి చేరుకుంటారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది ప్రపంచంలోనే అతి పెద్ద మెడిటేషన్ సెంటర్ ఈ ఆశ్రమంలోనే ఉంది.

ఎనిమిది లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది అలాగే కౌశలం పేరిట శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ శాంతి వనాన్ని సందర్శించిన తర్వాత సీఎం చంద్రబాబు హెలికాప్టర్లో బయల్దేరి అమరావతి చేరుకోనున్నారు. సచివాలయంలో అధికారులతో వేర్వేరు సమీక్షల్లో పాల్గొంటారు. సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు.





# ఆస్ట్రేలియా బీచ్‌లో కాల్పులు

## 10 మంది దుర్మరణం

**డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆస్ట్రేలియాలోని సిడ్నీ బీచ్‌లో ఉగ్రమూక ఇవాళ(ఆదివారం) జరిపిన కాల్పుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో యావత్ ప్రపం చం స్పందిస్తోంది. కాల్పుల్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆయా దేశాల ప్రధానులు, అధ్యక్షులు బాధితులకు తమ సంఘీభావం తెలుపుతున్నారు. కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత విదేశాంగశాఖ మంత్రి జయశంకర్ సోషల్ మీడియాలో స్పందించారు.హనుక్కా పండుగ మొదటి రోజును జరుపుకుంటున్న యూదులను లక్ష్యంగా చేసుకుని, ఆస్ట్రేలియాలోని బాండి బీచ్‌లో ఈ రోజు జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. భారత దేశ ప్రజల తరపున, తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ దుఃఖ సమయంలో మేము ఆస్ట్రేలియా ప్రజలకు సంఘీభావంగా నిలబడతాం. ఉగ్రవాదం పట్ల భారతదేశానికి ఏమాత్రం సహనం లేదు. ఉగ్రవాదపు అన్ని రూపాలు.. ప్రదర్శనలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి తాము మద్దతిస్తాం. అని భారత ప్రధాని నరేంద్రమోదీ తన సందేశంలో పేర్కొన్నారు.అటు, భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బాధిత, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఆస్ట్రేలియా ప్రధాని దిగ్భ్రాంతి

కాగా, బాండి బీచ్‌లో జరిగిన ఉగ్రదాడిపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథనీ అల్బానీజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అక్కడి దృశ్యాలు షాకింగ్‌గా, దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని చెప్పారు. పోలీసులు, ఎమర్జెన్సీ సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్‌తో, న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్‌తో మాట్లాడానని, పోలీసులతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలు.. ధృవీకరించిన తర్వాత వెల్లడి స్తామని చెప్పారు.

ఆ ప్రాంతంలో ఉన్నవారు పోలీసు సూచ నలను పాటించాలని ఆస్ట్రేలియా ప్రధాని ప్రజలకు పిలుపునిచ్చారు. కాగా, ఆస్ట్రేలి యా ప్రభుత్వం ఈ దాడిని ఉగ్రవాద దాడిగా ప్రకటించి, దర్యాప్తును వేగ వంతం చేసింది.

## నారా లోకేష్ ఢిల్లీ పర్యటన



**అమరావతి, డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఆయన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లను కలవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వీరితో వివరంగా చర్చలు జరపనున్నట్టు సమా చారం. ఈ భేటీలు రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించే దిశగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. నారా లోకేష్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రభుత్వం తరపున కీలకమైనదిగా పరిగణించబడుతోంది. కేంద్ర మంత్రులతో జరిగే సమావేశాల్లో విద్యా రంగంలో కొత్త కార్యక్రమాలు, ఐటీ రంగంలో పెట్టుబడులు, ఎలక్ట్రానిక్స్ రంగంలో అభివృద్ధి ప్రణాళికలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న సంస్కరణ లకు కేంద్ర సహాయం అవస

2లో

## ఆస్ట్రేలియా బీచ్ కాల్పుల దుండగుడ్ని ప్రాణాలొడ్డి పట్టుకున్న ధీశాలి..

**సిడ్నీ, డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండి బీచ్‌లో జరిగిన భయంకర ఉగ్రవాద దాడిలో ఒక సామాన్యుడు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించాడు. హనుకా పండుగ సందర్భంగా జరుగుతున్న జ్యూయిష్ కమ్యూనిటీ ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు కాల్పులు జరిపి 12 మందిని చంపేశారు. అయితే, ఒక మధ్యవయస్కుడైన ఆస్ట్రేలియన్ వ్యక్తి తన ప్రాణాలను పణంగాపెట్టి ఒక ఉగ్రవాదిని పట్టుకుని తుపాకీని బలవంతంగా లాక్కొని, అనేకమంది ప్రాణాలను కాపాడాడు.దీనికి సంబంధించిన వీడియో ఫుటేజ్‌లో ఈ ధీశాలి ధైర్యసాహసాలు

2లో








## పెమ్మసాని ఫైర్



**గుంటూరు జిల్లా, డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ నేత అంబటి రాంబాబుపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు డమ్మీలు అనటం అంబటికి మంచి పద్ధతి కాదని హితవు పలికారు. జగన్ అదేశాలతో వైసీపీ నాయకులు ఇలా మాట్లాడుతున్నారని.. అంబటి రాంబాబు పరిస్థితి తాను అర్థం చేసుకోగలనని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతల కామెంట్స్‌పై తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇవాళ(ఆదివారం) గుంటూరు జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణపై అంబటి రాంబాబు లాగా నేను మాట్లాడాలేనని

2లో

## నితిన్ నబిన్‌కు డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు

**అమరావతి, డిసెంబర్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఆదివారం నియమితులయ్యారు. ఆయన కు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. బీజేపీలో యువజన విభా గంలో ఆయన సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బిహార్ రాష్ట్ర రాజకీయాలతోపాటు ప్రజా జీవితంలో నితిన్ నబిన్ క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం బిహార్‌లో నితీష్ కేబినెట్‌లో మంత్రిగా ఆయన సేవలందిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా.. ఎన్.డి.ఏను పటిష్టంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఆ స్ఫూర్తిని నితిన్ నబిన్ బలంగా ముందుకు తీసుకు వెళ్తారని ఆకాంక్షిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్ష్యుడిగా నితిన్ నబిన్ నియామకంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విధంగా స్పందించారు.బిహార్‌కు చెందిన నితిన్ నబిన్‌ను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ పార్టీ అగ్రనాయకత్వం ప్రకటిం చింది. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసలు అందుతున్నాయి. ఇప్పటి వరకు పార్టీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న జేపీ నడ్డా.. ఆ పదవికి రాజీనామా చేయ నున్నారు. ఆ వెంటనే ఆ బాధ్యతలను నితిన్ నబిన్ స్వీకరిం చనున్నారు. చాలా కాలంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగుతున్నారు.ముచ్చటగా మూడోసారి ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఆయన కేబినెట్‌లో ఆరోగ్య శాఖ మంత్రిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టారు. అనంతరం పార్టీ అధ్యక్ష బాధ్యతలు సీనియర్ నాయకుడిని ఎంపిక చేసి.. వారికి అప్పగిస్తారంటూ ప్రచారం జరిగింది. ఆ క్రమంలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను నియమించారు. అనంతరం జాతీయ అధ్యక్షుడి పదవికి నితిన్ నబిన్‌ను ఎంపిక చేశారు.



## ఆస్ట్రేలియా బీచ్ కాల్పుల దుండగుడ్ని ప్రాణాలొడ్డి పట్టుకున్న ధీశాలి..

కళ్లకుకట్టినట్టు కనిపించాయి. బీచ్ సమీపంలోని పార్కింగ్ ఏరియాలో ఉగ్రవాది కాల్పులు జరుపుతున్నప్పుడు, తెలుపు షర్ట్ ధరించిన ఆ వ్యక్తి ఆకస్మికంగా దాడి చేసి, ఉగ్రవాదిని అడ్డగించి షాట్‌గన్‌ను లాక్కున్నాడు. ఆ తర్వాత ఆయుధాన్ని ఉగ్రవాది వైపు తిప్పి, అతన్ని భయపెట్టి వెనక్కి తగ్గించాడుదీంతో మరో ఉగ్రవాది తన కాల్పుల్ని ఆపి పరుగెత్తాడు. దీంతో మరింత మంది ప్రాణాలు పోకుండా కాపాడినవాడయ్యాడు. న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్ ఈ హీరోను 'నిజమైన వీరుడు'గా ప్రశంసించారు. 'ఆయన తన ప్రాణాలు లెక్కచేయకుండా గన్‌మన్‌ను డిజార్మ్ చేసి, అనేకమంది జీవితాలను కాపాడాడు. ఇలాంటి ధైర్యం అసాధారణమైనది' అని కీర్తించారు.ఆస్ట్రేలియా పోలీసులు ఈ దాడిని ఉగ్రవాద దాడిగా ప్రకటించారు. ఈ దాడికి ఉపక్రమించిన వారిలో ఒక ఉగ్రవాదిని మట్టుపెట్టగా, మరొకడ్ని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటన ఆస్ట్రేలియాలోని యూదు సమాజంపై దాడిగా అభివర్ణిస్తున్నారు.ఆస్ట్రేలియా ప్రధాని ఆంథనీ అల్బానీజ్ 'ఇది యూదు సమాజంపై లక్ష్యపెట్టిన దారుణ దాడి' అని ఖండించారు. ఇక, అనేక మంది ప్రాణాలు పోకుండా కాపాడిన సదరు వ్యక్తిని ఆస్ట్రేలియా ప్రజలతోపాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రశంసిస్తున్నారు. అతని వీరత్వానికి జై..జైలు కొడుతున్నారు.

## నారా లోకేష్ ఢిల్లీ పర్యటన

రమని లోకేష్ గతంలోనూ పలుమార్లు ప్రస్తావించారు. ఈ భేటీల ద్వారా ఆ సహకారం మరింత బలపడే అవకాశం ఉంది.

ఈ చర్చల్లో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కేటాయింపు, కొత్త పథకాల అమలు వంటి విషయాలు ప్రముఖంగా ఉంటాయని తెలుస్తోంది. నారా లోకేష్ గత పర్యటనల్లోనూ ఇలాంటి భేటీలు నిర్వహించి, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి మద్దతు కోరారు. ఈసారి కూడా విద్య, ఐటీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ముందుంజలో నిలిపేందుకు కీలక నిర్ణయాలు తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భేటీలు రాష్ట్ర ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని ఆశిస్తున్నారు.

నారా లోకేష్ పర్యటన రాజకీయంగా కూడా ఆసక్తికరంగా మారింది. కేంద్రంతో సత్సంబంధాలు నిర్వహిస్తూ రాష్ట్ర అవసరాలను నెరవేర్చే దిశగా ఈ భేటీలు ఉపయోగపడతాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్, అశ్వినీ వైష్ణవ్‌లతో జరిగే చర్చలు సానుకూల ఫలితాలను ఇస్తాయని, రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊతమిస్తాయని భావిస్తున్నారు. ఈ పర్యటన తర్వాత రాష్ట్రంలో కొత్త ప్రకటనలు రావచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి.

## అంబటి రాంబాబు అలా మాట్లాడొద్దు.. పెమ్మసాని ఫైర్

అన్నారు. రెండేళ్లలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చెస్తామని స్పష్టం చేశారు. రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి తొలగింపుపై ఏజెన్సీలతో తాము మాట్లాడుతున్నామని తెలిపారు. రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి తొలగింపు క్లిష్టమైన ప్రకియ అని చెప్పుకొచ్చారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు అయ్యేలోపు మిగిలిన రైల్వే బ్రిడ్జి తొలగిస్తామని పేర్కొన్నారు. శంకర్ విలాస్ సెంటర్ నిర్మాణంలో నష్టపోయిన వారికి పరిహారం చెల్లిస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ భరోసా కల్పించారు.

---

క్రైమ్ కౌంటర్ పోతిగంటి నాగేశ్వరావు క్రోసూరు, డిసెంబర్ 14 క్రోసూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనందు ఆదివారం 2013–14 వ సం. 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. 2013 – 14 వ సం. లో 10 వ తరగతి జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివి ఆయా ప్రాంతాల్లో స్థిరపడి ఈ రోజున జిల్లా పరిషత్ హై స్కూల్లో గెట్ టుగెదర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దుగ్గి బాబురావు 2013– 14 బ్యాచికి క్లాస్ టీచర్గా పని చేశారు. నేడు సైన్స్ ఉపాధ్యాయినిగా పని చేయుచున్న శ్రీమతి బి తులసి సౌజన్య నాడు పిఎస్ టీచర్ గా పని చేశారు. విద్యార్థులు ఈ విషయాలను గుర్తు చేసుకుని, వారి, వారి పూర్వ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఈ అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ముగించారు.

## కేకే కి శుభాకాంక్షలు తెలిపిన పొడపాడు శీను




: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా జనసేన పార్టీ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు మండలం పొడపాడు గ్రామానికి చెందిన పమిడిపాడు శ్రీనివాసరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణం శివ శ్రీనివాసరావు (కేకే) ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా నేడు పదవి బాధ్యతలు చేపడుతూ ఉండటంతో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు శీను కేకే గారు భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు శ్రీనివాసరావు

## వెల్దుర్తి స్టేషన్ హోంగార్డు అల్లూరి పిచ్చయ్య మృతి.



క్రైమ్ కౌంటర్ న్యూస్ వెల్దుర్తి. పల్నాడు జిల్లా,వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు పిచ్చయ్య శనివారం రాత్రి అస్మాత్తుగా అస్వస్థకు గురికావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతిచెందినట్లు తెలిపిన వైద్యులు.విధి నిర్వహణలో నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరుగా పేరుగాంచిన పిచ్చయ్య ఆకస్మిక మృతి చెందడంతో పోలీస్ శాఖను,కుటుంబ సభ్యులను,గ్రామస్తులను తీవ్రంగా కలిసి వేసింది.వీధి పట్ల అంకిత భావంతో పనిచేసే హోంగార్డుగా కాకుండానే,గ్రామంలో ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండే మంచి మనిషిగా గుర్తింపు ఉండేది.ఆయన మృతి బోదిలవీడు గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది.

## ఆవులూరు పాలెం లో ప్రజల వద్దకు ప్రవీణ్



క్రైమ్ కౌంటర్ పోదుగంటి నాగేశ్వరరావు –క్రోసూరు మండల టీడీపీ అధ్యక్షులు మొఘల్ జాన్‌క్రోసూరు, డిసెంబర్ 14 ప్రజల వద్దకు ప్రవీణ్, 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్రోసూరు మండలం ఆవులవారపాలెం గ్రామంలోని సచివాలయం వద్ద జరుగుతుందని క్రోసూరు మండల టీడీపీ అధ్యక్షులు మొగల్ జాను తెలిపారు. ఆవులవారపాలెం గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన పత్రికా ముఖంగా కోరారు. దయచేసి ఏ గ్రామంలో కార్యక్రమం జరిగితే ఆ గ్రామ నాయకులు వరకు మాత్రమే కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఏదైనా పనిమీద ఎమ్మెల్యే గారిని కలవాలనుకునే నియోజకవర్గం లోని ఇతర గ్రామాల నాయకులు కార్యక్రమం జరిగే గ్రామంలో మధ్యాహ్నం 2–3 గం. ల సమయం మధ్య కలవవలసినదిగా ఆయన కోరారు.

## రూ. 2.60 కోట్లతో రెంటచింతల మండలంలో అభివృద్ధి పనులు..!

### మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జూలకంటి..!



క్రైమ్ కౌంటర్ న్యూస్ రెంటచింతల: పల్నాడు జిల్లా,ఎన్ఆర్జీఎస్,జిల్లా పరిషత్ నిధులు దాదాపు రూ.2 కోట్ల,60 లక్షల వ్యయంతో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ముందుగా రెంటాల గ్రామంలో రూ10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా, రెంటచింతల,రైలుపేటలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు,జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న రూ.44 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ, వైఆర్ఎస్ స్కూల్ పక్కన బీసీ కాలనీలో మరో రూ.15 లక్షలతో నిర్మించిన మరో రోడ్డును ప్రారంభించారు.ఆ తరువాత మిట్టగుడిపాడు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయగా జెట్టిపాలెం,మల్లవరం గ్రామాల్లో రూ.20 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చేసి, ప్రారంభించారు. అనంతరం పశర్లపాడు గ్రామంలో రూ.10 లక్షలు,తుమృకోట గ్రామంలో రూ.15 లక్షలు,పాలువాయి గ్రామంలో రూ.25 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. చివరగా పాలువాయి జంక్షన్ నందు జిల్లా పరిషత్ నిధులతో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ డ్రైన్లను ప్రారంభించి,శిలాఫలకాన్ని అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరులో హిందూ సమ్మేళన కార్యక్రమం.!!



పెద్దవడుగూరు , క్రైమ్ కౌంటర్ న్యూస్ సిరాము రిపోర్టర్ అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని శ్రీ సరస్వతి హైస్కూల్లో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం విరజానంద స్వామీ జిల్లా సంచాలక నీలకంట బిజెపి మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి పాఠశాల అరెస్పాండెంట్ మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు విరజానందస్వామి మాట్లాడుతూ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాల ప్రభావంతో సనాతన ధర్మం ప్రారంభమైందని, ఈ సనాతన ధర్మం ప్రతి రూపమే హిందూ సమ్మేళనం అన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మం పాటించినప్పుడే సమాజం బాగుంటుందన్నారు. హిందూ సమ్మేళనం అనేది హిందూ ఐక్యతకు నిదర్శనమని వారు తెలిపారు.

## మిత్రుడు శ్రీనివాసరావు సినీ యాక్టర్ మురళీమోహన్ తో ఎమ్మెల్యే భాష్యం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : హైదరాబాద్ లోని తన మిత్రుడు పొట్లూరి శ్రీనివాస్ గృహంలో జరిగిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో మాజీ ఎంపీ మురళి మోహన్ , ప్రముఖ నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు మరియు ఇతరులతో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## యార్డు చైర్మన్గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన లింగా బ్రహ్మయ్య..!



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎంపిక చేసినందుకు మాచర్ల శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డిను కలిసి యార్డు చైర్మన్గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన దుర్గి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీ లింగా బ్రహ్మయ్య మరియు దుర్గి మండల టిడిపి నాయకులు.

## పలు కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎంపీ పెమ్మసానితో ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం మండలం గుండాలపాడు గ్రామంలో గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు కేంద్రం ప్రారంభంతో పాటు, మునగపాడు గ్రామ తారు రోడ్డును కేంద్ర సహాయక మంత్రి వర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దిమ్మగుడిలో హిందూ సమ్మేళన కార్యక్రమం,!!





**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ సి.రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని దిమ్మగుడి గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ముందుగా దిమ్మగుడి ఆయన స్వామి గుడి వద్ద నుండి ర్యాలీగా నిర్వహించారు ఈ సందర్భంగా విరజానందస్వామి మాట్లాడుతూ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాల ప్రభావంతో సనాతన ధర్మం ప్రారంభమైందని, ఈ సనాతన ధర్మం ప్రతి రూపమే హిందూ సమ్మేళనం అన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మం పాటించినప్పుడే సమాజం బాగుంటుందన్నారు. హిందూ సమ్మేళనం అనేది హిందూ ఐక్యతకు నిదర్శనమని వారు తెలిపారు.

## పలమనేరు ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** హైదరాబాదులోని తమ కార్యాలయానికి విచ్చేసిన మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డితో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు

## పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి..! -ఎమ్మెల్యే జూలకంటి



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల :** పల్నాడు జిల్లా,మాచర్ల పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు కంటున్న బంగారు కుటుంబాల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం కేసీపీ సిమెంట్స్ ఆధ్వర్యంలో స్థానిక కేసీపీ ఆడిటోరియంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్( %జూ=% ) కార్యక్రమాల్లో భాగంగా 45 మంది శిక్షణ పొందిన మహిళలకు దాదాపు రూ. 6 లక్షల విలువ చేసే కుట్టు మిషన్లను ఉచితంగా అయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జీఎం వెంకటరమణ, హెచ్ ఆర్ మేనేజర్ ఉదయ్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్షులు గా నాగరాజు



ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్షులుగా క్రోసూరు మండల తహసిల్దార్ వివి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మొత్తం 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 11మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా క్రోసూరు తహసిల్దార్ వివి నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా బి సుబ్బారావు (సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బి.సుబ్బారావు), ఉపాధ్యక్షులు ఎన్ ధనలక్ష్మీ (పెదకూరపాడు తహసిల్దార్), ఓఎస్ రాజశేఖర్ (ఒఎస్ సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం)లు ఎన్నికయ్యారు కార్యదర్శిగా డి.వెంటేష్ (జే ఎ ఆర్డీవో కార్యాలయం సత్తెనపల్లి) సంయుక్త కార్యదర్శులు గా ఎస్.శ్యామలత (ఉప తహసిల్దార్ పెదకూరపాడు), కేవీ నరసింహా రెడ్డి (సీనియర్ అసిస్టెంట్ ఆర్డీవో కార్యాలయం సత్తెనపల్లి), కోశాధికారి గా షేక్ జానీ భాష (ఉప తహసిల్దార్ అచ్చంపేట) కార్యనిర్వహక సభ్యులు గా టి.హైమారావు,(జే ఎ ముప్పాళ్ళ తహసిల్దార్ కార్యాలయం ముప్పాళ్ళ) ఎన్ రత్నకుమార్ (జే ఎ తహసిల్దార్ కార్యాలయం అమరావతి), జిల్లా కౌన్సిలర్ గా జి.అనిత (జే ఎ తహసిల్దార్ కార్యాలయం క్రోసూర్ ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముప్పాళ్ళ తహసిల్దార్ కె నగేష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్తెనపల్లి ఆర్డీవో జీ రమణకాంతరెడ్డి ఎన్నికల అధికారి కె నగేష్ లు అభినందించారు.


## ఏపీలో కొత్త రహదారి.. 2 వరుసల రోడ్డు 4 వరుసలుగా



అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటులో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నక్కపల్లి క్లస్టర్ రహదారిని విస్తరించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి నక్కపల్లి క్లస్టర్‌కు నిర్మిస్తున్నరెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. %చీ=%- 16 నుంచి నక్కపల్లి క్లస్టర్‌కు 36 కోట్ల రూపాయలతో రెండు వరుసల రహదారిని నిర్మిస్తున్నారు. అయితే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రెండు వరుసలను 4 వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ. 67.20 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మరోవైపు అనకాపల్లి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు నేపథ్యంలో నక్కపల్లి మండలం కాగిత నుంచి నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ కారిడార్‌ను మరింత విస్తరించనున్నారు. ఈ ప్రాంతంలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. భూసేకరణ ప్రాంతాల్లోని గ్రామాల్లో రహదారులు, పరిపాలన భవనాలు, కాలువలు నిర్మించనున్నారు. అలాగే ఫ్యాక్టరీలు ఏర్పాటయ్యే ప్రదేశానికి చేరుకునేందుకు నేషనల్ హైవే నుంచి 4.4 కిలోమీటర్ల మేరకు రహదారి నిర్మిస్తున్నారు. 2025 మార్చి నెలలో ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ రహదారి నిర్మాణం కోసం 26 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మరోవైపు ఈ రహదారి మీదుగానే బల్క్ డ్రగ్ పార్కు, స్టీల్ ప్లాంట్‌కు వాహనాలు రాకపోకలు సాగించనున్నాయి. ఈ నేపథ్యంలో దీనిని మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచించారు. మరోవైపు విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ హిల్‌లో రహదారి నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మధురవాడ ఐటీ హిల్-3లో బీటీ రోడ్డుతో పాటుగా .. రిటైనింగ్ గోడ నిర్మాణానికి అనుమతిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ రహదారి నిర్మాణం కోసం.. ఏపీఐఐసీ టెండర్లు కూడా పిలిచింది. ఇందులో అందరి కంటే తక్కువగా కోట్‌చేసిన కాంట్రాక్టర్ సంస్థకు పనులు అప్పగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

## ఆస్ట్రేలియాకు అండగా ఉంటామని ప్రకటించిన ప్రధాని మోదీ!





ఆస్ట్రేలియా సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం (డిసెంబర్ 14, 2025) తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ తన సంతాపాన్ని తెలియజేశారు. ఆస్ట్రేలియా పౌరులకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు.


ఈ ఉగ్రవాద దాడికి సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా %శ%లో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. "ఆస్ట్రేలియాలోని బోండి బీచ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దాడిలో, యూదుల పండుగ హనుక్కా మొదటి రోజు జరుపుకుంటున్న ప్రజలను ఉగ్రవాద కుట్ర లక్ష్యంగా చేసుకుంది" అని ఆయన రాశారు. ఉగ్రవాద దాడిపై భారతదేశం తరపున సంతాపం ప్రకటిస్తూ, 'ఈ భయంకరమైన ఉగ్రవాద దాడిలో తమ ప్రియమైన వారిని శాశ్వతంగా కోల్పోయిన అన్ని కుటుంబాలకు భారత ప్రజల తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియాకు భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. "ఈ దుఃఖ సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు పూర్తి సంఘీభావంగా నిలుస్తాము. భారతదేశం ఉగ్రవాదం పట్ల సహించేలేదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అన్ని రూపాలు, వ్యక్తీకరణలకు మద్దతు ఇస్తుంది" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు, భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కూడా సిడ్నీ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ఎక్స్-పోస్ట్‌లో పేర్కొన్నారు. సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన సామూహిక కాల్పులను ఆస్ట్రేలియా అధికారులు ఉగ్రవాద దాడిగా ప్రకటించారు. ఈ దాడిలో పది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారు. యూదుల పండుగ హనుక్కా జరుపుకోవడానికి బోండి బీచ్‌లో 1,000 మందికి పైగా ప్రజలు గుమిగూడినట్లు సమాచారం. కాల్పులు జరిపిన వారిలో ఒకరని భావిస్తున్న వ్యక్తి కూడా మరణించగా, రెండవ కాల్పులు జరిపిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలావుంటే, సిడ్నీ ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్‌తో సంబంధాలు బయటపడినట్లు తెలుస్తోంది. సీనియర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఒకరు తెలిపిన వివరాలను ప్రకటించారు. కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకరిని సిడ్నీలోని బోనీరిగ్‌కు చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించారు. అతను పాకిస్తాన్‌లోని లాహెూర్ నివాసి. కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఆదివారం సాయంత్రం 24 ఏళ్ల నవీద్ అక్రమ్ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. సోషల్ మీడియా ప్రకారం, లాహెూర్‌కు చెందిన 24 ఏళ్ల నవీద్ అక్రమ్ సిడ్నీలోని అల్-మురాద్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుతున్నాడు. వైరల్ వీడియో ప్రకారం, దాడి చేసిన వ్యక్తి నవీద్ అక్రమ్ అని, అతను నిరాయుధుడిగా ఉన్నాడని, అయితే అతను అక్కడి నుండి పారిపోయిన తర్వాత మరిన్ని కాల్పులు జరిపాడని తెలుస్తోంది. ప్రస్తుతం రెస్క్యూ బాంబు డిస్పోజల్ యూనిట్ వాహనంపై పని చేస్తోందని పోలీసులు తెలిపారు. బోండిలోని కాంప్‌బెల్ పరేడ్‌లో ఒక వాహనంలో అనేక ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాలు కనుగొన్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. "ఆయుధాల రకం%శొ% సంఘటన స్థలంలో కనుగొన్న మరికొన్ని విషయాలు, మరణించిన నేరస్థుడికి సంబంధించిన కారులో ఒక అధునాతన పేలుడు పరికరాన్ని కనుగొన్నాము" అని కమిషనర్ లాన్యన్ అధికారికంగా ప్రకటించారు. "ఇది ప్రతీకారం తీర్చుకునే సమయం కాదు, పోలీసులను వారి పని చేయనివ్వాల్సిన సమయం ఇది" అని %చీూఔ% పోలీస్ కమిషనర్ మాల్ లాన్యన్ అన్నారు.


# సినిమా



# ‘అదే ఎక్కువైంది’..

ఇటీవల కాలంలో పలు సినిమా ఈవెంట్లు, ఫంక్షన్లకు బాగానే హాజరవుతున్నారు బండ్ల గణేష్. అయితే కొన్నిసార్లు ఈయన ఇతర హీరోలను టార్గెట్ చేస్తూ పరోక్షంగా మాట్లాడిన తీరు వివాదాలకు కారణమవుతోంది. ఇక బండ్లన్న సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు కూడా హాట్ టాపిక్ అవుతుంటాయి. అసలు విషయంలోకి వెళితే.. స్టార్ యాంకర్ సుమ రోషన్ కనకాల హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా మోగ్లీ. కలర్ ఫొటో దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ సినిమాలో సాక్షి అనే అమ్మాయి హీరోయిన్ గా నటించింది. శనివారం (డిసెంబర్ 13)న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. మొదటి రోజు రూ.1.20 కోట్ల కలెక్షన్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలో అల్లు అర్జున్ లాంటి పలువురు సినీ ప్రముఖులు మోగ్లీ సినిమాకు బెస్ట్ విషెస్ అందిస్తున్నారు. సినిమా సూపర్ హిట్ అవ్వాలని ఆకాంక్షించారు. తాజాగా బండ్ల గణేష్ సైతం మోగ్లీ సినిమా పై స్పందించాడు. ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాన్ని తెలియజేశాడు.“వైల్డ్ బ్లాక్‌బస్టర్” ట్యాగ్ చూశాక అనుకున్నా%ఔ% పోస్టర్ మాటలే, సినిమా వేరేలా ఉ ంటుందేమో అని.. కానీ సినిమా చూసాక అర్థమైంది ,పోస్టర్ ఇంకా సాఫ్ట్ గా ఉ ందని! ప్రత్యేకంగా చెప్పాలి మా సుమ రాజీవ్ కొడుకు అని స్టార్టింగ్ లో అనుకున్నా%ఔ% కానీ స్క్రీన్ మీద చూసాక అర్థమైంది రోషన్ కనకాల అనే నటుడు పుట్టాడు . ఇది అతని రెండో సినిమా. డైరెక్టర్ సందీప్ రాజ్ రైటింగ్, మాటల్లో సింప్లిసిటీ, సీన్స్ లో క్లారిటీ! ఇక బండి సరోజ్ కుమార్ విలనిజం, విలన్ కదా అని ఎక్కువ చేయలేదు. అదే ఎక్కువ అయ్యింది. సాక్షి అమాయకత్వం సినిమాకి చక్కని బ్యాలెన్స్! కాల భైరవ మ్యూజిక్ సీన్ కి అవసరమైన చోటే వచ్చి పని చేసింది!! విశ్వప్రసాద్ గారి సినిమా టేస్ట్ టేస్ట్ అంటే ఇదే అని మళ్లీ గుర్తు చేశారు! మొత్తానికి ం మోగ్లీ సినిమా చూసాక “వైల్డ్” అనే మాటకి అర్థం అప్‌డేట్ అయింది! కంగ్రాట్స్ టీమ్ మోగ్లీ . ఇలాంటి సినిమాలు ఇంకా రావాలి. మనం థియేటర్ లో నవ్వుతూ బయటకి రావాలి‘ అని రాసుకొచ్చారు బండ్ల గణేశ్.





# 30 రోజుల పాటు అల్లం తింటే.

అల్లంతో లెక్కలెనన్నీ ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే అల్లాన్ని ఎన్నో వైద్యులకు ఔషధంగా కూడా వినియోగిస్తారని చెబుతున్నారు. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమెటరీ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చునని వివరిస్తున్నారు. పూర్తి డిటెల్స్‌కి వెళితే%ఔ

అల్లం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనపు కొవ్వును కరిగించి బరువు తగ్గడంలో సహాయపడుతుందే కాకుండా, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచడంలో అల్లం బాగా సహాయ పడుతుంది.

ముఖ్యంగా చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, తలనొప్పి, మైగ్రేన్, నడుంనొప్పి, వెన్నుపూస నొప్పి, మోకాలి నొప్పులు, జాయింట్ పెయిన్స్ వంటి సమస్యలను తగ్గించడానికి అల్లం బాగా పనిచేస్తుంది. ఇందులో నొప్పి, వాపును తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రోజుకు 2 నుంచి 5 గ్రాముల అల్లంను రెండు వారాల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

అల్లంతో కలిగే లాభాల్లో ముఖ్యంగా కీమోథెరపీ, రేడియోథెరపీ, క్యాన్సర్ బాధితులకు ఆకలి తగ్గిపోతుంది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి కొన్నిసార్లు ఆకలిగా అనిపించదు. అలాంటివారికి నీళ్లల్లో నిమ్మరసం, అల్లం కలిపి ఇవ్వడం వల్ల ఆకలి పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో అల్లం తినడం లేదా అల్లం నీరు తాగడం శరీర డిటాక్స్‌కు సహాయపడుతుంది.

ఒక నెలపాటు ప్రతిరోజూ అల్లం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అల్లంలోని పదార్థాల వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల పరిమాణం తగ్గుతుంది. అంతేకాదు.. ఇది చర్మాన్ని మెరిసేలా చేసి, జుట్టును బలంగా, ఒత్తుగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుంది. ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఈ సహజ ఔషధాన్ని మీ రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవడం మంచిది.



# ఆ వ్యాధిగ్రస్తులకు దివ్వ ఔషదం.

ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది మజ్జిగను తీసుకోవడం మానేశారు. కానీ వారికి తెలియని విషయం ఏంటంటే మజ్జిగతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మన తాతల కాలంలో చాలా మంది ఈ మజ్జిగను ఆహారంలో చేర్చుకోవడంతో ఆరోగ్యంగా, ఎలాంటి వ్యాధుల భారీన పడకుండా ఉండేవారు. మజ్జిగ మధుమేహ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉ ంటుంది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కర స్థాయిను నియంత్రిండంతో పాటు శరీరానికి కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి అనేక పోషకాలను అందిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మజ్జిగను తమ ఆహారంలో చేర్చుకుంటే ఆ సమస్యకు దూరం చేసుకోవచ్చు.మజ్జిగలో కరివేపాకు కలపడం

మన శరీరంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే.. మన త్వరగా బలహీనంగా మారిపోతాం. అలాగే ఇది అనేక రకాల వ్యాధులకు దారి తీస్తుంది. ఒక వేళ మీరు అధిక చక్కెరతో బాధపడుతుంటే.. మీరు ఆహారంలో పెరుగుకు బదులుగా మజ్జిగను చేర్చుకోవడం ఉత్తమం. ఎందుకంటే మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. అయితే మజ్జిగలో కొన్ని కరివేపాకులు కలుపుకొని తాగడం వల్ల దాని ప్రయోజనాలను మరింత పొందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.కరివేపాకు మజ్జిగ ప్రయోజనాలు కరివేపాకు కలిపిన మజ్జిగను తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందుకోసం మనం ఒక గ్లాసు మజ్జిగలో 10 నుండి 15 కరివేపాకు ఆకులు వేసి, మూతపెట్టి, దాదాపు 1 గంట పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత దాన్ని ఆహారంలో కలిపి తీసుకున్నా, లేదా నేరుగా తాగినా వాటి ప్రయోజనాలు మనం పొందచ్చు. కరివేపాకు మీ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిచడంతో పాటు మూత్రపిండాల్లో రాళ్లకు కూడా తొలగిస్తుంది. అలాగే మన కంటి చూపును మెరుగు పరుస్తుంది. మీ జుట్టు సమస్యను తగ్గిస్తుంది.

గమనిక: పైన పేర్కొన్న సమాచారం కొన్ని నివేదికలు, ఇంటర్నెట్ ఆధారంగా అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించలేదు. వీటిని పాటించే ముందు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# 117కే సౌతాఫ్రికా ఆలౌట్

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో భారత బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. సిరీస్ 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ఆధిక్యం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియా రెండు కీలక మార్పులతో దిగింది. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్‌కు బదులుగా యువ ఆటగాళ్లు హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్‌లకు అవకాశం దక్కింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టుకు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత బౌలర్లు మొదటి ఓవర్ నుంచే సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టారు. అర్ష్‌దీప్ సింగ్ మొదటి ఓవర్‌లోనే రీజా హెండ్రిక్స్‌ను అవుట్ చేయగా, ఆ తర్వాత హర్షిత్ రాణా గత మ్యాచ్‌లో బాగా ఆడిన క్వింటన్ డి కాక్‌ను, డెవాల్డ్ బ్రెవిస్‌ను వెంటవెంటనే పెవిలియన్ పంపాడు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి సౌత్ ఆఫ్రికా కేవలం 3 వికెట్లకు 25 పరుగులు మాత్రమే చేయగలిగింది. 11వ ఓవర్‌లో శివమ్ దూబే, కార్బిన్ బాష్ వికెట్ తీయడంతో 50 పరుగులు దాటకుండానే సగం జట్టు అవుటైంది.

ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బంతితో చరిత్ర సృష్టించాడు. 7వ ఓవర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ (9 పరుగులు) వికెట్ తీయడం ద్వారా హార్దిక్ పాండ్యా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తన 100వ వికెట్‌ను పూర్తి చేసుకున్నాడు. ఇప్పటికే 100 సిక్సర్లు కొట్టిన హార్దిక్, ఈ అరుదైన 100/100 డబుల్ రికార్డు సాధించిన తొలి భారతీయ ఆటగాడిగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ మాత్రం క్రీజులో నిలబడి ఒంటరి పోరాటం చేశాడు. వరుణ్ చక్రవర్తి తన స్పిన్‌తో డోనోవన్ ఫెరీరా (20), మార్కో జాన్సెన్‌ల వికెట్లను తీశాడు.

కెప్టెన్ మార్క్రమ్ మాత్రం ధాటిగా ఆడి, 41 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 18వ ఓవర్‌లో హర్షిత్ రాణాపై రెండు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి స్కోరు వేగాన్ని పెంచడానికి ప్రయత్నించాడు. అయితే 19వ ఓవర్‌లో మార్క్రమ్ 61 పరుగుల వద్ద అర్ష్‌దీప్ సింగ్‌కు చిక్కడంతో సౌత్ ఆఫ్రికా ఇన్నింగ్స్ ముగిసింది. చివరికి, సౌతాఫ్రికా జట్టు 20 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సాధించడానికి టీమిండియా ముందు ఇప్పుడు 118 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది.



# ఇరుజట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఇదే

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఈరోజు కీలకమైన మూడో మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది. తొలి మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల తేడాతో విజయం సాధించగా, రెండో టీ20లో సౌతాఫ్రికా 51 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఈ రోజు మ్యాచ్ గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సాధించాలని సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా ఉవ్విళ్లూరుతోంది. ధర్మశాల మైదానంలో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

సాయంత్రం 6:30 గంటలకు టాస్ జరిగింది. టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ధర్మశాల మైదానంలో సాధారణంగా ముందుగా బ్యాటింగ్ చేయడం లాభదాయకం. ఇక్కడ చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ 2022లో జరిగింది. అప్పటి నుంచి ఇక్కడ జరిగిన 5 ఐపీఎల్ మ్యాచ్‌లలో నాలుగుసార్లు ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లే విజయం సాధించాయి.ఆటగాళ్ల ఫామ్, రికార్డులు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది టీ20 ఇంటర్నేషనల్‌లో సూర్యకుమార్ 8 సార్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం కాగా, గిల్ 5 సార్లు సింగిల్ డిజిట్ స్కోర్ చేశాడు.ఈ ఫార్మాట్‌లో ఇప్పటికే తనను తాను నిరూపించుకున్న సంజు శాంసన్, గత రెండు మ్యాచ్‌లలో ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేదు. ఈ మ్యాచ్‌లో విఫలమైన శుభ్‌మన్ గిల్ స్థానంలో కాకపోయినా, శివమ్ దూబే స్థానంలో సంజు శాంసన్‌కు అవకాశం దక్కవచ్చని అంచనా వేస్తున్నారు. భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 100 వికెట్ల మైలురాయికి కేవలం ఒక వికెట్ దూరంలో ఉన్నాడు. అలాగే, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి కూడా టీ20ఐలో 50 వికెట్లు పూర్తి చేయడానికి ఒక వికెట్ అవసరం.

సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టగల సామర్థ్యం ఉన్న స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను భారత జట్టు మేనేజ్‌మెంట్ పట్టించుకోవడం లేదు. ఎనిమిదో స్థానం వరకు బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాడిని ఉంచాలని భావించడం వల్ల కుల్దీప్‌ను పక్కన పెడుతున్నారు. వరుణ్ చక్రవర్తితో పాటు కుల్దీప్‌ను ఆడిస్తే బ్యాటింగ్ బ్యాలెన్స్ దెబ్బతింటుందని భావిస్తున్నారు.

సౌతాఫ్రికా యువ బ్యాట్స్‌మెన్ డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఏడాది టీ20 క్రికెట్‌లో 100 సిక్సర్లు కొట్టడానికి కేవలం నాలుగు సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఈ మైలురాయిని చేరుకుంటే, ఒక సంవత్సరంలో 100 ప్లస్ సిక్సర్లు కొట్టిన ఐదో ఆటగాడిగా, సౌత్ ఆఫ్రికా నుంచి రెండో ఆటగాడిగా (2024లో హెన్రిచ్ క్లాసెన్ తర్వాత) నిలుస్తాడు.

టీమ్ స్క్వాడ్‌లు భారత జట్టు (స్క్వాడ్): సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, శివమ్ దూబే, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jaganna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com